## మాదాపూర్ శిల్పారామంలో

# భరతనాట్య ప్రదర్శన

**శేరిలింగంపల్లి,జనవరి 11 (ప్రజాజ్యోతి)** మాదాపూర్ శిల్పారామంలో ఆదివారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కుమారి తనూజ ప్రహసిని తన భరతనాట్య ప్రదర్శనలో శ్లోకం,కల్యాణ రామ కృతి,దారి చుచు పదం అంశాలను ప్రదర్శించి మెప్పించారు.మార్గళి మాసం పురస్కరించుకొని నృత్య కిన్నెరా సంస్థ శ్రీమత్ మద్దాలి ఉష గాయత్రీ శిష్యురాలు కుమారి యశస్వినీ ఆధ్వర్యం లో అలివేలుమంగా చరితం కూచి పూడి



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 12, జనవరి 2026
www.prajajyothinews.com
పేజీలు :10



## జర్నలిస్టుల సంక్షేమానికి

# సంపూర్ణ సహకారం అందిస్తాం

- ఎమ్మెల్యే కెపి. వివేకానంద్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు

ఎమ్మెల్యే ఎమ్మెల్సీలను మర్యాదపూర్వకంగా కలిసిన (న-143) కుత్బుల్లాపూర్ నూతన కార్యవర్గం

శాలువాతో నూతన కమిటీ సభ్యులను సత్కరించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

వివరాల3లో..



## సికింద్రాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ సాధించే వరకు

# పోరాటం ఆగదు

## - అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష: మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**బోయిన్ పల్లి, జనవరి 11 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్‌కు ప్రత్యేక మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు పోరాటాన్ని ఆపేది లేదని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకైనా సిద్ధమని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు .సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఆదివారం బాలంరాయ్‌లోని లీ ప్యాలెస్ లో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ అధ్యక్షతన విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తలసాని శ్రీని వాస్ యాదవ్ మాట్లాడుతూ, ఘన చరిత్ర కలిగిన సికింద్రాబాద్ పేరు, అస్థిత్వాన్ని దెబ్బతీయాలనే కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు. సికింద్రాబాద్ ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు ఈ నెల 17వ తేదీన 10 వేల మందితో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి ఎంజీ రోడ్‌లోని గాంధీ విగ్రహం వరకు నల్ల బ్యాడ్జీలు, జెండాలతో శాంతియుత ర్యాలీ నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ పోరాటంలో భాగంగా ధర్నాలు, రాస్తారోకోలు, బంద్‌లు, దీక్షలు చేపడతామని, అయినా ప్రభుత్వం స్పందించకపోతే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని

వివరాల7లో..

# జంట నగరాల్లో సంక్రాంతి శోభ

## - గంగిరెద్దుల కళతో సాంప్రదాయానికి జీవం

వివరాలు 3లో..



## ఎలిప్ ఇండస్ట్రీస్ రహదారి మూసివేతపై

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పరిశీలన


వివరాల4లో..



## కోర్టు ఆదేశాలను బేఖాతారు చేసిన పంచాయితీ కార్యదర్శి?

-సరైన పత్రాలు లేకుండానే ఒకరి ఆస్తి అసబంధికులకు బదిలీ?

గ్రామకంఠం ఆస్తి కావడంతోనే అధికార దుర్వినియోగం!




వివరాల5లో..

# నత్తనడక రోడ్డు పనులు

**- మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి**

**- కాంట్రాక్టర్ అలసత్వం అధికారుల నిర్లక్ష్యం,ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లేమి**

**- శ్రీదేవి థియేటర్ అమీన్పూర్ రోడ్ నాసిరకంతో నిర్మిస్తున్న వైనం**

**- మట్టి తీయకుండా మొరం పోయకుండా పాత రోడ్డు మీదనే నిసిరకం డస్ట్ పోసి నిర్మిస్తున్న రోడ్డు**

**- నత్తనడక రోడ్డు పనుల వలన లక్షలాది మంది ప్రజలు ప్రజలు,వాహనదారులు ఇబ్బంది**

**శేరిలింగంపల్లి,జనవరి 11 (ప్రజాజ్యోతి):** పాత రోడ్ తీయకుండానే కొత్త రోడ్ వేయటం వలన రోడ్ కు ఇరువైపుల ఉన్న ఇండ్లు గుంతల మయంగా మారుతున్నాయి. రోడ్ నిర్మాణం,ప్రజల సౌకర్యం కోరకా? లేక ప్రజలను ఇబ్బంది పెట్టడం కోరకా? కాంట్రాక్టర్,అధికారులు,ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వలన నరక యాతన పడుతున్న ఇంటి యజమానులు,వాహనదారులు..శ్రీదేవి థియేటర్ అమీన్పూర్ 150 ఫీట్ రోడ్డుని అధికారుల పర్యవేక్షణ లో,నాణ్యత తో త్వరగా పూర్తి చేయాలని శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్న మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి.శేరిలింగంపల్లి నియోజకవ ర్గం,చందానగర్ డివిజన్ లో శ్రీదేవి థియేటర్ అమీన్పూర్ రోడ్ ను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి.నవత రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టర్ అలసత్వం ,అధికారుల నిర్లక్ష్యం,ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లేమి.... క్షుణ్ణంగా కనిపిస్తుందని,శ్రీదేవి థియేటర్ అమీన్పూర్ రోడ్ నాసిరకంతో నిర్మిస్తున్నరు అని,మట్టి తీయకుండా మొరం పోయకుండా పాత రోడ్డు మీదనే నిసిరకం డస్ట్ పోసి రోడ్డును నిర్మిస్తున్నరు అని,నత్తనడక రోడ్డు పనుల వలన లక్షలాది మంది ప్రజలు ప్రజలు,వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు అని,పాత రోడ్ తీయకుండానే కొత్త రోడ్ వేయటం వలన రోడ్ కు ఇరువైపుల ఉన్న ఇల్లు గుంతల మయంగా మారుతున్నాయి అని,ఎం చానెల్స్ వారి కెమెరాలు ఒక సారి శ్రీదేవి థియేటర్ అమీన్పూర్ రోడ్ వైపు చూపించాలని అభ్యర్ధన అని,పత్రిక విలేకరుల సోదరులు ఒక్క సారి శ్రీదేవి థియేటర్ అమీన్పూర్ రోడ్ వైపు చూడాలని సూచన అని,రోడ్ నిర్మాణం,ప్రజల సౌకర్యం కోరకా? లేక ప్రజలను ఇబ్బంది పెట్టడం కోరకా? అని కాంట్రాక్టర్ ,అధికారులు,ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వలన నరక యాతన పడుతున్న ఇంటి యజమానులు,వాహనదారులు అని,శ్రీదేవి థియేటర్ అమీన్పూర్ 150 ఫిట్ రోడ్డుని అధికారుల పర్యవేక్షణలో,నాణ్యత తో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఎం.డి సలీం,చందర్ రావు,గౌస్,రామా రావు,విజయ్,బాబా,అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలలో పాల్గొన్న కొమిరిశెట్టి సాయిబాబా

**- మహిళా విజేతలకు బహుమతులు అందజేసిన కొమిరిశెట్టి సాయిబాబా**





**శేరిలింగంపల్లి,జనవరి 11 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ లోని ప్రేమ్ నగర్ బి బ్లాక్ లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అల్లాఉద్దీన్ పటేల్ నిర్వహణలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో చందా నగర్ మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి శేరిలింగంపల్లి సీనియర్ నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. కార్యక్రమంలో భాగంగా పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మిద్దెల మల్లారెడ్డి,రవి యాదవ్,శ్రీనివాస్ గౌడ్, పార్నంది శ్రీకాంత్,షాంలెట్ శ్రీనివాస్ దారుగుపల్లి నరేష్,పెద్దగోని రమేష్ గౌడ్,చారి,లావణ్య, కమల,సరితా,సల్మాన్ ,శిరీన్ బేగం,దశరథ్, షబ్బీర్,మహబూబ్,కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాధవ నవగర్ కాలనీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**- మాధవ్ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మాధవ్ నగర్ కాలనీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి మెగా ముగ్గుల పోటీ కార్యక్రమంలో భాగంగా చంపపేట్ డివిజన్ పరిధిలోని మాధవ నగర్ కాలనీలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, రంగురంగుల ముగ్గులతో సంక్రాంతి పండుగ వైభవాన్ని ప్రతిబింబి పజేశారు. మహిళల ఉత్సాహం, సృజనాత్మకత ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాలనీ మహిళలందరికీ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా అత్యంత ఆకర్షణీయంగా ముగ్గులు వేసి, మొదటి ముగ్గురు విజేతలుగా నిలిచిన మాధవి భవాని లావణ్య లకు కడారి శ్రీలత కడారి రాజేష్ జూలర్స్ వారు నగదు బహుమతులు అందజేశారు.అలాగే పోటీలో పాల్గొన్న ప్రతీ మహిళకు కన్స లేషన్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం మహిళల ప్రతిభను ప్రోత్సహి ంచ డమే కాకుండా, సమాజంలో ఐక్యతను, సాంస్కృతిక విలువలను మరింత బలపరి చిందని అన్నారు ఈ కార్యక్రమంలో మద్ది సురేఖ జంగారెడ్డి అనిత రజితారావు జ్యోతి ఎం అనిత



కడారి శ్రీలత అమల యమ్మ భాష కాలనీ కార్యదర్శి డాక్టర్ ప్రణీత్ ఉయ్యాల యాదయ్య విజయసేనారెడ్డి ముత్యాలు ఈ వెంకట్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి కొండల్ రెడ్డి ఈ కార్యక్రమంలో సుమారు 65 మంది ముగ్గుల పోటీలో పాల్గొన్నారు తెలియజేశారు కాలనీ నివాసులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలను తీరుస్తూ ఉచిత వైద్య సేవలు అందించడమే నా లక్ష్యం బికేఆర్



**కుత్బుల్లాపూర్ జనవరి 11(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 294 డివిజన్ గండి మైసమ్మ డబల్ బెడ్ రూమ్ సముదాయంలో బికేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 23వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథుల ుగా బికేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం జరిగింది వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యలో ఉండి వారి సమస్యలు తీరుస్తూ కార్పొరేట్ స్థాయిలో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడమే నా ఏకైక లక్ష్యం బస్తీలలో ఈ ఉచిత వైద్య సేవ లు మరింత వేగవంతం చేస్తూ మీలో ఒకడినై మీ సమస్యలు తీరుస్తూ ఉచిత వైద్య సేవలు అందించడమే నా నా లక్ష్యం అని తెలిపారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కావలి గణేష్ నరేష్ నాగేష్ నాగరాజు యాదవ్ వెంకటరమణ నాగరాజ్ యాదవ్ మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు

# సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ చొరవతో వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి11(ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని బండ రావిరాల గ్రామ ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతూ పక్క గ్రామాలకు వెల్లి మంచి నీటిని తెచ్చుకుంటున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సంకల్పంతో బండరావిరాల గ్రామపంచాయతీకి నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన కందికంటి విజయ్ కుమార్,పాలకవర్గం చొరవ తీసుకొని గెలిచిన నెల రోజుల లోపే ఆదివారం రోజు వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేసి గ్రామస్తుల మంచినీటి సమస్యకు పరిష్కారం చూపారు.వివరాల్లోకి వెళితే మంచినీటి సమస్యకు పరిష్కారం కోసం సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ దాతల సాయం కోరడంతో వాటర్ ఫిల్టర్ ధాత దాదాపు సుమారు 3 లక్షల రూపాయల వ్యయంతో దంటపల్లి శ్రీదర్ రెడ్డి మరియు సహకరించిన డైనో వరల్డ్ అధినేత ప్రశాంత్ రెడ్డి ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా సర్పంచ్ కంది కంటి విజయ్ కుమార్ మట్లాడుతూ ఫిల్టర్ వాటర్ కోసం గ్రామ ప్రజలు చిన్నరావిరాల,గువ్వలేటి ఇతర స్థలాలకి వెళ్లి తెచ్చుకోవడం చూసి బాధ కలిగించిందన్నారు. అలాగె పాత వాటర్ ఫిల్టర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉండడం వల్ల విద్యార్థులకు ఇబ్బందిగా మారేదిఎలాగైనా ఈ సమస్యను పరిష్కరించి గ్రామ ప్రజలకు,పాఠశాల విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఉండాలని దాతల సహకారంతో ఈ వాటర్ ఫిల్టర్ ను పాఠశాల ఆవరణ బయట ఏర్పాటు చేశామన్నారు.అత్యాధునిక టెక్నాలజీతో నిర్మించిన ఈ వాటర్ ఫిల్టర్ ను గ్రామ ప్రజలందరు వినియోగించుకోవాలని కోరారు.అధికారంలోకి వచ్చి నెలరోజులు తిరగకముందే సమస్యలను పరిష్కరిస్తుండడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దూస శంకర్ ముదిరాజ్,వార్డు సభ్యులు నేమురగోముల మహేశ్,కన్నె భరత్ యాదవ్, ఏర్పుల హరికృష్ణ,కందికంటి అనూష-ప్రవీణ్,గుండ్ల భవాని-శివ ముదిరాజ్, కారోబార్ ఏర్పుల శ్రీశైలం, గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# లలిత హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం

## - ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అంతరం సర్పంచ్ ఉపసర్పంచ్





**చేవెళ్ల జనవరి 11(ప్రజా జ్యోతి):** చేవెళ్ల లలిత హాస్పిటల్ సౌజన్యంతో అంతారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అంతరం గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి, ఉప సర్పంచ్ కావలి వెంకటేష్ బాబు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామంలో మొత్తం 144 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయమని అన్నారు. వైద్య శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన లలిత హాస్పిటల్ యజమాన్యానికి వైద్యులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు స్థానిక నేతలు సిహెచ్ సుధాకర్ న్యాయవాది గోపాల్ గౌడ్ గ్రామస్తులు లలిత హాస్పిటల్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జనవరి 11 (ప్రజా జ్యోతి)** కొమురవెల్లి మల్లికార్జున స్వామి (మల్లన్న) ఆలయ కమిటీ చైర్మన్ నార్సింహా రెడ్డి ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మరియు టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపాతి రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా స్వామివారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా యాదవ్ పాల్గొన్నారు

# నూతన సీసీ రోడ్లను ప్రారంభించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి11(ప్రజాజ్యోతి)** హయత్ నగర్ డివిజన్‌లోని వసంత్ నగర్‌లో దాదాపు 49 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన సీసీ రోడ్లను నేడు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ అభివృద్ధే నా బాధ్యత,ప్రజల సౌకర్యమే నా లక్ష్యం. వసంత్ నగర్‌తో పాటు డివిజన్‌లోని ప్రతి కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నాం. సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు కాకుండా శాశ్వత పరిష్కారాలు అందించాలనే సంకల్పంతో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ పనులు పూర్తి చేయిస్తున్నాం. ప్రజల నమ్మకం, సహకారంతో హయత్ నగర్ డివిజన్‌ను ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దుతూ ముందుకు సాగుతాం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను, జిల్లా ఎంఎ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్,నాయకులు సంఘీ అశోక్, జంజ్య నాయక్, అధ్యక్షులు అమృతం అశోక్ కాలనీ కాలనీ సంక్షేమ సంఘం జంగారెడ్డి, అయ్యప్ప రెడ్డి, వేషాల



చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు,వెంకటేశ్వర్లు,జంగారెడ్డి ,వినయ్,నరేంద్ర, పెంటయ్య, నవీన్,వసంత నగర్ కమిటీ వసంత నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తాం

## :ఎమ్మెల్యే కెపి. వివేకానంద్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు ఎమ్మెల్యే ఎమ్మెల్సీలను మర్యాదపూర్వకంగా కలిసిన (ఎ-143) కుత్బుల్లాపూర్ నూతన కార్యవర్గం శాలువాతో నూతన కమిటీ సభ్యులను సత్కరించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**కుత్బుల్లాపూర్ జనవరి 11(ప్రజా జ్యోతి)** జర్నలిస్టుల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించడంలో, వారి సంక్షేమం కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎల్పీ విప్ కెపి. వివేకానంద్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు లను వేర్వేరుగా ఆదివారం వారి నివాస కార్యాలయం వద్ద తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఖఔజీఎ-143)కుత్బుల్లాపూర్ నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ లు అభినందిస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని, ప్రజా సమస్యలను వెలికితీయడంలో వారు నిరంతరం శ్రమిస్తారని కొనియాడారు. నూతన కార్యవర్గం జర్నలిస్టుల అభివృద్ధికి, వారి అభ్యున్నతికి కట్టుబడి పనిచేయాలని సూచించారు. ఈ భేటీలో పాల్గొన్న వారిలో యూనియన్రాష్ట్ర నాయకులు శివాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలేపాక వెంకట్, మాజీ అధ్యక్షులు సుధీర్ మంకాల, కుత్బుల్లాపూర్ యూనియన్ నూతన అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణరెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నాలేటి మాధవరెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, ఉపాధ్యక్షులు బాన్సువాడ వెంకటేష్, సహాయ కార్యదర్శులు జుట్టు సాయి, సూర్య చందర్, కార్యనిర్వాహక కార్యదర్శులు పెంటయ్య, సందీప్, కార్యవర్గ సభ్యులు శ్రీరామ రాజు, పి. శివ, నిరుడి శివ, రవీందర్ తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికలకు బీజేపీ సిద్ధం

## -బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అమరం మోహన్ రెడ్డి

**శామీర్ పేట్, జనవరి 11,(ప్రజాజ్యోతి)** రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అన్ని వార్డుల్లో పోటీచేసి తమ సత్తాను చాటుకుంటుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి అమరం మోహన్ రెడ్డి తెలిపారు. ఆదివారం ముడుచింతలపల్లి మున్సిపాలిటీలోనీ కేశవరం సూపర్ సంగీత్ ఫంక్షన్ హాల్లో మండల అధ్యక్షుడు తప్పట్ల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల కార్యచరణ పై, అలాగే మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో ఉన్న సమస్యల పై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ తరపున అన్ని వార్డుల్లో అభ్యర్థులను నిలబెట్టి వారిని గెలిపించి మూడుచింతలపల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకుంటామని కార్యకర్తలను ఉద్దేశించి చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా నాయకులు నరేందర్ రెడ్డి,దయాకర్,జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి నాగరాజు చారి,



మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, ఉపాధ్యక్షులు దొండ మహేష్, విజయలక్ష్మి, పరమేష్, హనుమంతు, జగన్మోహన్ రెడ్డి, కళ్యాణి, వెంకటేష్ నాయక్, సాయిబాబా, అరుణ్ సంతోష్, నరేష్, వీరేష్ నాయక్, రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, దేవేందర్, వెంకటేష్ గౌడ్, సత్యనారాయణ, జగదీష్, బాబు, మున్సిపాలిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తా

## - ప్రజల త్రాగునీటి కోసం గ్రామంలో బోరు వేయించిన

## - బాచుపల్లి గ్రామ కొంతం సబితా యుగంధర్ రెడ్డి

**మహేశ్వరం, జనవరి 11,(ప్రజా జ్యోతి)** గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని బాచుపల్లి గ్రామ కొంతం సబితా యుగంధర్ రెడ్డిఅన్నారు. బాచుపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని సర్పంచ్ సబితా యుగంధర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ముందు గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందని అందులో భాగంగా గ్రామంలో నీటి సమస్య ఉన్నందున ఆదివారం నాడు బోరు వేయించడం జరిగిందని సర్పంచ్ సబితా యుగంధర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లక్ష్మారెడ్డి సహాయ సహకారాలతో మన గ్రామంలో బోరు వేయించడం జరిగింది. గ్రామ పాలకమండలి సభ్యులందరూ బోరు వేయించే సందర్భంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమ్మరి నరేష్, వార్డ్ మెంబర్స్ ఎర్ర ప్రమీల ప్రభు, ఇస్తారు అనిత శ్రీనివాస్, ఎగిశెట్టి రాజు, దువ్వాసి నరసింహా, చెవులపల్లి కృష్ణ, ఎర్ర మానస శ్రీనివాస్ , మద్దెల శాంతమ్మ శ్రీశైలం, యాలాల రాఘవేందర్, నవీన్ గౌడ్, పగడాల సుధాకర్, వల్లీ కృష్ణ, ఇట్ట మోని శంకరయ్య, హరీష్‌గౌడ్, మలగల విజయ్, పెద్ది గాని మహేందర్, నాగుల రమేష్,మధుసూదన్

రెడ్డి, యాదగిరి గౌడ్, కాటం మహేందర్, గ్రామ ప్రజలు, పెద్దలు పాల్గొన్నారు.



# జంట నగరాల్లో సంక్రాంతి శోభ

## - గంగిరెద్దుల కళతో సాంప్రదాయానికి జీవం

**బోయిన్ పల్లి, జనవరి 11. (ప్రజా జ్యోతి):** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జంట నగరాలు సాంప్రదాయ శోభతో కళకళలాడుతున్నాయి. ముఖ్యంగా వీధి వీధిన కనిపిస్తున్న గంగిరెద్దులు ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. రంగురంగుల అలంకరణలు, గంటల మోగులు, జానపద పాటలతో గంగిరెద్దుల ప్రదర్శనలు చిన్నారులనే కాదు పెద్దలను కూడా ఆనందంలో ముంచుతున్నాయి. ప్రతి సంవత్సరం సంక్రాంతికి రెండు రోజుల ముందు ఆంధ్రప్రదేశ్ నుంచి గంగిరెద్దులతో ప్రయాణించి తెలంగాణలోని జంట నగరాలకు వస్తామని ఒక గంగిరెద్దు యజమాని తెలిపారు. “ఇది మా తాతల కాలం నుంచి వస్తున్న వృత్తి. సంక్రాంతి సమయంలోనే కొంత ఆదాయం సంపాదించగలుగుతున్నాం. ప్రజలు ఇచ్చే ధాన్యం, డబ్బుతోనే మా కుటుంబాలు బతుకుతున్నాయి” అని ఆయన చెప్పారు. పట్టణ జీవనంలో మాయమవుతున్న గ్రామీణ సంస్కృతికి గంగిరెద్దుల కళ జీవం పోస్తోందని నగరవాసులు అంటున్నారు. ఆధునికత పెరుగుతున్నా, ఇలాంటి సంప్రదాయాలు కనిపిస్తే సంక్రాంతి పండుగకు అసలైన అందం వచ్చిందనే భావన కలుగుతోందని వారు అభిప్రాయపడుతున్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా



గంగిరెద్దుల సందడి జంట నగరాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. గ్రామీణ జీవనాన్ని, జానపద కళలను గుర్తు చేస్తూ, తరతరాల సంప్రదాయాన్ని ముందుకు తీసుకెళ్తున్న గంగిరెద్దుల కళాకారులకు ప్రభుత్వం, ప్రజలు తగిన ప్రోత్సాహం అందించాలన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఒడియా పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఘన సంక్రాంతి వేడుకలు

## - 2,000 మందికి పైగా ఒడియా ప్రజలతో బంధు మిలన్



**బోయిన్ పల్లి, జనవరి 11. (ప్రజా జ్యోతి).** ఒడియా పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్, సికింద్రాబాద్--హైదరాబాద్ (ఓపిడబ్ల్యూఎఎస్ ) ఆధ్వర్యంలో నూతన సంవత్సరం, ఒడియా బంధు మిలన్ మరియు మకర సంక్రాంతి వేడుకలు జయ లక్ష్మి గార్డెన్స్, గన్ రాక్, ఆర్టీసీ కాలనీ, సికింద్రాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జంట నగరాల నుంచి 2,000 మందికి పైగా ఒడియా ప్రజలు పాల్గొని పండుగ శోభను పెంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై, ఒడియా సమాజం ఐక్యతను ప్రశంసించారు. కల్నల్ సంజీవ్ వర్మ, సామల రాఘవ రెడ్డి, జంప ప్రతాప్, శంకర్ రెడ్డి, లిబ్బీ బెంజమిన్, అభిజిత్ భట్టాచార్జీ, హేమంత్ సింగ్, అడ్వకేట్ సునీల్ కుమార్ ఝా, అడ్వకేట్ రవి కుమార్ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ఓపిడబ్ల్యూఎఎస్ అధ్యక్షుడు రష్మి రంజన్ మహాపాత్ర అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జాతీయ గీతం ఆలాపన, మొక్కలు నాటడం, కేక్ కటింగ్, ఒడిస్సీ నృత్య ప్రదర్శనలు, గాన ప్రదర్శనలు, మహిళలు మరియు పిల్లల కోసం ఆటలు, క్విజ్, తంబోలా, రుచికరమైన విందు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. సంగీతం, భజనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సికింద్రాబాద్, హైదరాబాద్ జంట నగరాలలో నివసిస్తున్న ఒడియా సమాజ సంక్షేమమే ఓపిడబ్ల్యూఎఎస్ లక్ష్యమని అధ్యక్షుడు రష్మి రంజన్ మహాపాత్ర తెలిపారు. భవిష్యత్తులో వార్షిక జగన్నాథ రథయాత్ర నిర్వహణ కోసం సికింద్రాబాద్‌లో శ్రీ జగన్నాథ ఆలయం స్థాపనకు తెలంగాణ ప్రభుత్వానికి భూమి కోసం అధికారిక అభ్యర్థన చేసినట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కమిటీ సభ్యులు, వాలంటీర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఎలిప్ ఇండస్ట్రీస్ రహదారి మూసివేతపై మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పరిశీలన



**కుత్బుల్లాపూర్ జనవరి 11 (ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం సర్కిల్ పరిధిలో పాత గాజులరామారం డివిజన్ లోని కైసర్ నగర్ కు ఆనుకుని ఉన్న ఎలిప్ ఇండస్ట్రీస్ కి వెళ్లే రహదారిని పోలీస్ వారు మూసివేయడంతో దానిని ఈరోజు పరిశీలించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఈ రహదారి సుమారు 20 సంవత్సరాల నుండి ఉందని ఈ రహదారి ద్వారా కైసర్ నగర్, దేవేందర్ నగర్, రావి నారాయణరెడ్డి నగర్, మహదేవపురం, గాజులరామారం, బాలయ్య నగర్ ల నుండి అనేకమంది సుమారు 3000 మంది వరకు డ్యూటీలకు వెళ్తారని, కైసర్ నగర్ కు ఆనుకుని హెచ్ ఏ ఎల్ వెంచర్ ఉందని ఇందులో ఎలిప్ ఇండస్ట్రీకి వెళ్లే రహదారి లో గతంలో ఒక కిడ్నాప్ జరిగిందని అందుచేత పోలీస్ అధికారులు ఈ రహదారిని మూసివేయడం జరిగిందని ఈ మార్గం ద్వార డ్యూటీలకు వెళ్లే చుట్టుపక్కల కాలనీ వారందరూ ఈ సమస్యను నా దృష్టికి తీసుకురావడం జరిగిందని అందుచేత ఈరోజు ఈ రహదారిని పరిశీలించడానికి రావడం జరిగిందని తెలియజేశారు. వెంటనే పోలీసు అధికారులతో కూడా మాట్లాడటం జరిగింది. ఈ విషయాన్ని లిఇన్చార్జి మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి మరియు సిపి దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే ఈ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అధికారులు ఇలా చేయడం వలన కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికంగా ఉన్న బస్తి నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ 137 మందిపై కేసులు

**శేరిలింగంపల్లి,జనవరి 11 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. ఈ డ్రైవ్‌లో భాగంగా మొత్తం 137 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 92 ద్విచక్ర వాహనదారులు, 05 ఆటోలు, 39 కార్లు, 01 హెవీ వెహికల్స్ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే --- 108 మంది 35 ఎంజీ/100 ఎంఎల్ నుంచి 200 ఎంజీ/100 ఎంఎల్ మధ్య, 16 మంది 201 ఎంజీ/100 ఎంఎల్ నుంచి 300 ఎంజీ/100 ఎంఎల్ మధ్య, 13 మంది 301 ఎంజీ/100 ఎంఎల్ నుంచి 550 ఎంజీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం (05.01.2026--09.01.2026)లో మొత్తం 929 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులుపరిష్కరించాయి. వీరిలో 23 మందికి జరిమానా, జైలు శిక్ష, 33 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 873 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# మాదాపూర్ శిల్పారామంలో భరతనాట్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి,జనవరి 11 (ప్రజాజ్యోతి)** మాదాపూర్ శిల్పారామంలో ఆదివారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కుమారి తనూజ ప్రహసిని తన భరతనాట్య ప్రదర్శనలో శ్లోకం, కల్యాణ రామ కృతి, దారి చుచు పదం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. మార్గళి మాసం పురస్కరించుకొని నృత్య కిన్నెరా సంస్థ శ్రీమత్ మద్దాలి ఉష గాయత్రీ శిష్యురాలు కుమారి యశస్వినీ ఆధ్వర్యం లో అలివేలుమంగా చరితం కూచి పూడి నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. కుమారి యశస్వినీ అలమేలుమంగా గ, కుమారి ఆశ్రిత వెంకటేశ్వరా స్వామి గ ,నారదుడు గ రమ్యవేణి, దీప, ఛాత్యురాశ్రీ, చేరిష్య, సహస్ర, కార్తీక, వర్షిణి, విషిక మొదలైన వారు వివిధ పాత్రలకి ఆహార్యం అభినయంతో సందర్శకులను మెప్పించారు .



# పడమటి తండా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తా

**-రేషన్ షాప్ వద్ద రేషన్ కార్డు దారులకు బ్యాగ్ లను అందజేసిన**

**-పడమటి తండా గ్రామ కంటెస్టెడ్ సర్పంచ్ రాజు నాయక్**



**మహేశ్వరం, జనవరి 11, (ప్రజా జ్యోతి)** పడమటి తండా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని పడమటి తండా గ్రామ కంటెస్టెడ్ సర్పంచ్ రాజు నాయక్ అన్నారు. రేషన్ షాప్ వద్ద రేషన్ కార్డు దారులకు బ్యాగ్ లను రాజు నాయక్అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపడమటి తండా గ్రామ పంచాయతీని అభివృద్ధి చేయడమే నా లక్షం అని కాంగ్రెస్ పార్టీ ఇచ్చినా హామీల ప్రకారం కొత్తగా రేషన్ కార్డులు, పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు,స్ట్రీట్ లైట్లు,డ్రైనేజీ సి సి రోడ్లు, మహిళా డ్వాక్రా సంఘమ్ భవనము,రైతు రుణ మాఫీ 2.00000రెండు లక్షల రూపాయల వరకు కరెంట్ ఫ్రీగా 200వందల యూనిట్లు వరకు రైతు బందు 6000 ఆరు వేలు రూపాయలు గ్రామ విల్లెజ్ కి బస్సు సౌకర్యాలు కల్పించి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోలాని భావన అదే విదంగా మా గ్రామస్తుల సహకారం తో చేస్తానని రాజు నాయక్ అన్నారు. ఈ కార్యక్రమం లో సురేష్. భాస్కర్, శ్రీను,గోప్య నాయక్, లింగ్య, కృష్ణ, శివ, గోపాల్, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలతో యువతకు సంపూర్ణ ఆరోగ్యం

**మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్**





**శామీర్ పేట్, జనవరి 11,(ప్రజాజ్యోతి)** క్రీడా పోటీలతో యువతకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. ఆదివారం మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లిలోని మినీ స్టేడియం లో మూడుచింతలపల్లి మాజీ ఉప సర్పంచ్ వంగ వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి ప్రీమియర్ లీగ్ క్రికెట్ , వాలీబాల్, పుట్ బాల్, క్యారమ్స్, చెస్ ఆటలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువత చెడు అలవాట్లకు బానిసై భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారన్నారు. తమ విలువైన సమయాన్ని సామాజిక మాధ్యమాల్లో వృథ చేస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో సంక్రాతి పండుగ సందర్భంగా వంగ వెంకటరమణ రెడ్డి యువతకు క్రికెట్ కిట్టులు అందజేసి క్రీడా పోటీలు నిర్వహిఒచడం అభినందనీయమన్నారు. ఆటల పోటీల ద్వారా యువతలో క్రమశిక్షణ, పోటీతత్వం, శారీరక దృఢత్వం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్,లక్ష్మారెడ్డి,రాజేంద్రప్రసాద్ గౌడ్, బస్వరెడ్డి,వీరేషం,బాలకృష్ణ, శశిధర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాము, యాదగిరి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# చర్చి అభివృద్ధికి లక్ష విరాళం

**- విరాళం అందజేసిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మిట్ట వెంకటరంగారెడ్డి**



**చేవెళ్ల జనవరి 11(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద వార్డులోనీ నూతన అపోస్తులిక చర్చీ అభివృద్ధికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి రూ. 1లక్ష విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రార్థన మందిరాలు నిర్మించడం వల్ల ఆధ్యాత్మికత నెలకొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బోడ రామయ్య, గ్రామస్తులు రాములు, నర్సింలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# డిప్లొమా, ఇంజనీరింగ్ విద్యార్థుల దిక్సూచి డి ఎస్ ఎఫ్

## రామోజీ ఫిల్మ్ సిటీలో డి ఎస్ ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన సినీ ఫైటర్స్ రామ్ లక్ష్మణ్ లు



**కూకట్ పల్లి, జనవరి 11 (ప్రజా జ్యోతి)** . తెలంగాణ పాలిటెక్నిక్ స్టూడెంట్ జేఏసీ, డిఎస్ ఫ్ రాష్ట్ర కమిటీ క్యాలెండర్ ను సినీ ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ లు రామోజీ ఫిల్మ్ సిటీలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సినీ ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ లు మాట్లాడుతూ డిప్లొమా, ఇంజనీరింగ్ విద్యార్థుల దిక్సూచి డి ఎస్ ఎఫ్ అని, ఇంజనీరింగ్ విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేసి, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రముఖ సినీ ఫైటర్స్ రామ్ లక్ష్మణ్ లు అన్నారు. తెలంగాణ పాలిటెక్నిక్ స్టూడెంట్ జేఏసీ, డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ముద్రించిన 2026 క్యాలెండర్ ని సినీ ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ లు ఆదివారం రామోజీ ఫిల్మ్ సిటీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిఎస్ ఫ్ స్థాపించిన నుండి ఇప్పటివరకు పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం డిఎస్ఫ వారు నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అభినందించి, రాష్ట్ర కమిటీ నాయకులను సన్మానం చేశారు. పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విద్యార్థుల భవిష్యత్తు కోసం వారి సమస్యల పరిష్కరణ కోసం వారి సంక్షేమం కోసం పనిచేయాలని డి. ఎస్. ఎఫ్ నాయకులతో భేటీ అయి దిశ నిర్దేశం చేశారు. అదేవిదంగా విద్యార్థులు, యువత చెడు వ్యాసనాలకు డ్రగ్స్, మదక ద్రవ్యలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జె. ఎన్టీ. యూ. హెచ్ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, పాలిటెక్నిక్ స్టూడెంట్ జేఏసీ డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ఎరవెల్లి జగన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ముందు వరుసలో ఉండి కొట్లాడిన పాలిటెక్నిక్ విద్యార్థులు, తెలంగాణ వచ్చిన తర్వాత వారి సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కరణ కోసం డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ పనిచేస్తుందని తెలిపారు. అదే విధంగా విద్యార్థి సంఘం స్థాపించినది మొదలు ఇప్పటివరకు అనేక విజయాలు పోరాడి సాధించుకున్నవే దీనిలో ముఖ్యంగా 1. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఒకటి లేదా రెండు సబ్జెక్టులు ఫెయిల్ అయిన వేలాదిమంది విద్యార్థులకు జీవితం నిస్తూ డిప్లొమా సర్టిఫికెట్ ఇచ్చేలా అవార్డు ఆఫ్ డిప్లొమా ను 2020లో పోరాడి సాధించింది. 2. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిపోయిన సీట్లకు పోరాటం చేసి స్పాట్ అడ్మిషన్. 3. పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం యూనివర్సిటీలలో బీటెక్ సీట్లు పెంపుకై పోరాడి సాధించింది. 4. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇనిస్ట్రాంట్ పరీక్ష విధానంను పోరాడి సాధించింది. 5. పాలిటెక్నిక్ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్స్ ను పోరాటం చేసి సాధించింది. 6. పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర స్థాయి క్రీడలను నిర్వహించేందుకు కృషి చేసింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ ఫ్ రాష్ట్ర అధ్యక్షులు వివేక్ పటేల్, ప్రధాన కార్యదర్శి గడ్డం సతీష్ గౌడ్, మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు చింతల అఖిల సోను, ప్రధాన కార్యదర్శి మౌనిక యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లపు మారుతీ, ఉత్తర తెలంగాణ అధ్యక్షులు బత్తుల సాయి రాజు, ధర్మ తేజ, ఉస్మానియా యూనివర్సిటీ ఇంచార్జ్ మాసం శ్యామ్, జె. ఎన్టీ. యూ హెచ్ ఇంచార్జ్ మహేష్ యాదవ్, కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ రేవంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ముగ్గుల పోటీలు

## కైట్ ఫెస్టివల్ ఐక్యతకు మారు పేరు...పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, జనవరి 11 (ప్రజా జ్యోతి) :** సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ప్రకాశం నగర్ డివిజన్ లోని శ్రీశ్రీశ్రీ భూలక్ష్మి అమ్మవారి దేవాలయం ప్రాంగణంలో విశాల్ సుధాం ఆధ్వర్యంలో భరత్ నగర్ లో పోచమ్మ టెంపుల్ దగ్గర ఇష్ట కామేశ్వరి కోలాటం గ్రూప్ ఆధ్వర్యంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు సౌజన్యంతో ఏర్పాటు చేసిన సంక్రాంతి ముగ్గుల పోటీల కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ముగ్గుల పోటీలలో మహిళల సోదరీమణులు, యువతులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. మహిళాసోదరీమణులు వేసిన ముగ్గుల ను తిలకించి మహిళలను అభినదించి, అనంతరం పోటీలో విజేతలకు ప్రత్యేక బహుమతులు, పాల్గొన్న వారికీ బహుమతులు అందజేయడం జరిగింది. కాంగ్రెస్ యువ నాయకులు కుక్కల వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఫతేనగర్ డివిజన్ గణేశ్ ఆలయం దగ్గర నిర్వహించిన కైట్ ఫెస్టివల్ కార్యక్రమానికి సత్యం శ్రీరంగం హాజరై, వారి చేతుల మీదుగా పతంగులు పంపిణీ చేసారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలుగు ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతి బింబం సంక్రాంతి. మహిళలందరూ సంతోషంగా వారిలో ఉన్న కళ నైపుణ్యాన్నివెలికితీయడానికి రంగురంగుల ముగ్గుల పోటీలు దోహదపడుతాయని అన్నారు. ముగ్గుల పోటీల ద్వారా మహిళలలో సృజనాత్మకత బయటపడుతుందని, మహిళలందరూ వారి వాకిళ్ళలో ముగ్గులు వేసి ఒక్కొక్కరి నైపుణ్యం బయటికు వెళ్లబుచ్చుతారని తెలిపారు. పతంగులు ఎగరవేసటప్పుడు చిన్నారులు జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాల బారిన పడవొద్దని, తల్లితండ్రులు అవగాహనా కల్పించాలని, పండుగ అందరు సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రోటోకాల్ కార్యదర్శి సూరజ్ తివారి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు టోచర్, నరసింగరావు, బేగంపేట్ రమేష్, వరహాల స్వామి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, డివిజన్ ల మహిళా అధ్యక్షురాలు రాధా, జోజమ్మ, జాన్ దేవదానం, సుర్జీత్ గౌడ్, నరసింహ యాదవ్, సప్పిడి భాస్కర్, ఇష్ట కామేశ్వరి కోలాటం గ్రూప్ అధ్యక్షురాలు కర్నాటి శివలక్ష్మీ, వ్యవస్థాపకులు అరుణ ఉపద్రష్ట సాయి అలేఖ్య, ఆర్గనైజర్ వరుదు సుజాత, చున్ను పాషా, భరత్, అశోక్ ముదిరాజ్, వెంకటేష్, భరత్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, బాల, అరుణ్ గౌడ్, భరత్ వంశీ, చిటుకోరు కృష్ణ, పెద్ద ఎత్తున మహిళా సోదరీమణులు, స్థానిక కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున హాజరైనారు.

# కోర్టు ఆదేశాలను బేఖాతారు చేసిన పంచాయితీ కార్యదర్శి?

## -సరైన పత్రాలు లేకుండానే ఒకరి ఆస్తి అసబంధికులకు బదిలీ?

## గ్రామకంఠం ఆస్తి కావడంతోనే అధికార దుర్వినియోగం!




**మేడ్చల్, జనవరి 11 (ప్రజాజ్యోతి):** సొమ్మొకరిది సోకొకరిది అన్న చందంగా ఉంది ఓ అధికారిణి వ్యవహారం. వివరాల్లోకి వెళితే.. ఎల్లంపేట్ మునిసిపాలిటీ పరిధి నూతన్కల్ గ్రామంలో ఒకరి గ్రామ కంటానికి సంబంధించిన ఆస్తిని మరొకరి పేరుపై బదిలీ చేసేందుకు సరైన పత్రాలు లేకుండానే గ్రామపంచాయతీగా నూతనకల్ ఉన్న సమయంలో ఆ గ్రామ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న అధికారిణి ఆస్తిని సంబంధితలకు తెలియకుండానే మరొకరి పేరుపై బదిలీ చేసినట్లు పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నూతన్కల్ గ్రామపంచాయితీలో సదరు గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న అధికారిని, ఒకరికి చెందిన ఆస్తిని వారి సంబంధీకులకు ఎలాంటి సమాచారం లేకుండా మరొకరిపై ఆస్తి మార్పిడి చేసినట్లు కీలక సమాచారం స్థానికుల వద్ద నుండి ఉంది. పలు విలువైన పత్రాలు లేకపోతే ఆస్తి మార్పిడి చేయొద్దని కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ సదరు అధికారిణి ఈ వ్యవహారంపై అవినీతి ఆరోపణలు తీవ్రస్థాయిలో వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం యొక్క ఆదేశాలను పక్కన పెట్టి మరీ ఆస్తి మార్పిడి ఎలా చేస్తారని సదరు ఆస్తిపరులు, గ్రామస్తులు ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయంలో సదరు అధికారిణి వివరణ కోరెందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాకపోవడం విడ్డూరమైన అంశం అని చెప్పవచ్చు. ఇదే విషయమై మరిన్ని వివరాలతో "ప్రజాజ్యోతి" ప్రత్యేక కథనం మరో సంచికలో.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ & కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించిన కొమిరిశెట్టి సాయిబాబా, తాడిబోయిన రామస్వామి





**శేరిలింగంపల్లి, జనవరి 11 (ప్రజాజ్యోతి):** మన సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఆదివారం ఆదర్శ్ నగర్ కాలనీ రోడ్డు నెంబరు 2లో, బాలాజీ నగర్ శారదా హైస్కూల్ దగ్గర మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ..పరిశుభ్రత,ఆరోగ్యం,అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి,సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరంకూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక భంగిమలలో పనిచేయవలసి ఉంటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. ఈ పోటీలలో 25 ం 25 మంది మహిళలు పాల్గొన్నారు. విజయలక్ష్మి కస్తూరి విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహి ళా నాయకురాళ్ళు రాణి,వరలక్ష్మి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సాధనకు ప్యాలెస్‌లో విస్తృత సమావేశం



**బోయిన్ పల్లి, జనవరి 11. (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్‌కు ప్రత్యేక మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో బాలంరాయ్‌లోని లీ ప్యాలెస్ లో ఆదివారం విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సికింద్రాబాద్ పరిధిలోని ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి వర్యులు, సికింద్రాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షత వహించారు. సికింద్రాబాద్ అభివృద్ధికి మున్సిపల్ కార్పొరేషన్ అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. పరిపాలనా సౌలభ్యం, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజలకు వేగవంతమైన సేవలందించేందుకు కార్పొరేషన్ ఏర్పాటు కీలకమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ముట్ట గోపాల్, సికింద్రాబాద్ కాంటోన్మెంట్ బోర్డు సభ్యులు, మాజీ బోర్డు సభ్యులు, కార్పొరేటర్లు, అలాగే వ్యాపార, వాణిజ్య, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో జె ఎన్ ఆర్ ముఖ్యం గా పాల్గొని, సికింద్రాబాద్‌కు మున్సిపల్ కార్పొరేషన్ అవసరం, ప్రాంత అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారంపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ చారిత్రక ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని, ప్రత్యేక పరిపాలనా హోదా కల్పించాలని పలువురు వక్తలు కోరారు. సికింద్రాబాద్ అభివృద్ధి కోసం ఐక్యంగా పోరాడాలని, అన్ని వర్గాల ప్రజల సహకారంతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సమావేశం నిర్ణయించింది.

# చేవేళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరిన పెద్ద మంగళారం మాజీ ఎంపీటీసీ సుమలత జైపాల్ రెడ్డి



**మొయినాబాద్ జనవరి 11( ప్రజా జ్యోతి )** కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన, సంక్షేమ పథకాల అమలు నచ్చి బి ఆర్ ఎస్ పార్టీ పెద్ద మంగళవారం గ్రామ మాజీ ఎంపీటీసీ పాటి సుమలత జైపాల్ రెడ్డి, పాటి సుధాకర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథలయ చైర్మన్ ఎలాగంటి మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్, మొయినాబాద్ మండల పిఎసిఎస్ చైర్మన్ మందాడి చంద్రారెడ్డి, పెద్ద మంగళారం మాజీ సర్పంచ్ చేగురి రామకృష్ణ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్బంగ మాజీ ఎంపీటీసీ పాటి సుమలత జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాధరణ పొందుతూ సుస్థిర అభివృద్ధికై పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో బంగారు తెలంగాణ దిశగా అడుగులేస్తున్న చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాబన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి చంద్రారెడ్డి, మందాడి రాఘవరెడ్డి, హిమాయత్ నగర్ మాజీ సర్పంచ్ పల్లగొల్ల మల్లేష్ యాదవ్, సురంగల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం వెంకట్ రెడ్డి, పల్లగొల్ల అశోక్ యాదవ్, మాజీ ఎంపీటీసీ పట్నం రాం రెడ్డి, రేణుట్ల రాజు గౌడ్, బేగరి రాజు, కొత్తపల్లి విక్రంరెడ్డి, కమ్మరి యాదగిరి చారి, ఏం సురేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణాలు తీసిన ఆన్లైన్ గేమ్

## ఎక్కడినుండో బ్రతకడానికి వచ్చి ఆన్లైన్ గేమ్ కు అలవాటు పడి ప్రాణాలు పోగొట్టుకున్న యువకుడు



**కేశంపేట జనవరి 11 ప్రజా జ్యోతి** ఆన్లైన్ గేమ్ కు బానిసలై కూలి పని చేసిన డబ్బులు పోగొట్టుకొని జీవితంపై విరక్తి చెంది ప్రాణాలు పోగొట్టుకున్న ఘటన కేశంపేట మండలంలో చోటు చేసుకుంది పోలీసుల వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి ఒక వ్యాపారి దగ్గర బీహార్ నుంచి వచ్చిన గుడ్డు కుమార్ యాదవ్ 20 తండ్రి సికిందర్ యాదవ్ బ్రతుకుతెరువుకోసమై కేశంపేట లో ఒక వ్యాపారి దగ్గర కూలి పని కుదుర్చుకొని రెండు నెలల నుండి పనిచేస్తున్నాడు అయితే గుడ్డు కుమార్ యాదవ్ ఆన్లైన్ గేమ్ కు అలవాటు పడి వచ్చిన డబ్బులన్నీ కాజేయడంతో అతని అన్న అయినా బబ్లు కుమార్ యాదవ్ మందలించాడు అయినా కూడా మారకుండా వచ్చిన డబ్బులు అన్ని ఆన్లైన్ గేమ్ ఆడేవాడని బబ్లు కుమార్ యాదవ్ తెలిపాడు జనవరి 6 తారీకు ఎవరు చెప్పకుండా పనిచేసే దగ్గర నుండి వెళ్లిపోయాడు విషయం తెలుసుకున్న అన్న బబ్లు కుమార్ యాదవ్ ఎంత వెతికినా తన బంధువులకు ఫోన్ చేసి అడిగిన ఆచూకీ దొరకలేదు జనవరి 11 తారీఖు మూడు గంటల సమయంలో కేశంపేట శివారులో వాగుపై ఉన్న మైసమ్మ చెట్టు దగ్గర గుర్తు తెలియని వ్యక్తి టవల్తో ఉరివేసుకొని చనిపోయినట్టు గా సమాచారం వచ్చింది విషయం తెలుసుకున్న అతని బంధువులు వాగు దగ్గరికి వెళ్లి చూడగా సొంత తమ్ముడైన గుడు కుమార్ యాదవ్ అని తెలుసుకున్నారు అతని జేబు నుండి సెల్ ఫోన్ తీసి చూడగా ఇతనే గుడ్డు కుమార్ అని నిర్ధారణ చేసుకున్నారు గుడ్డు కుమార్ కొన్ని రోజుల నుండి ఆన్లైన్ గేమ్ కు బానిసై కూలి పని చేసిన డబ్బులని అయిపోవడంతో మనస్థాపాన్నిగురై ఉరి వేసుకుని చనిపోయినట్టుగా గుడ్డు కుమార్ అన్న పోలీసులకు ఫిర్యాదు చేశాడు ఈ విషయపై ఎస్సై రాజకుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన వంగ వెంకటరమణ రెడ్డి

**శామీర్ పేట్, జనవరి 11,(ప్రజాజ్యోతి)** మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండల కేంద్రానికి చెందిన సాదం నరేష్ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న మూడుచింతలపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ వంగ వెంకటరమణ రెడ్డి బాధితుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సాదం నరేష్ మృతికి గల కార ణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు అంతక్రియల నిమిత్తం తన వంతు సహాయంగా రూ. 30,000/- అందజేశారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. నిరుపేదలకు ఎల్లవేళల అండగా ఉంటానని ఆయన తెలిపారు.

# ప్రశాంతి హిల్స్ డివిజన్ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, జనవరి 11,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రశాంతి హిల్స్ జీహెచ్ఎంసీ డివిజన్ ముఖ్య నాయకులతో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీహెచ్ఎంసీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని, కిందిస్థాయిలో పార్టీని మరింత బలో పేతం చేయాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ నాయకత్వంలో, సబితా ఇంద్రారెడ్డి నాయ ం కత్వంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు . రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో భారీ నుంచి అతి భారీ సీట్లతో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే గారు ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ప్రశాంతి హిల్స్ డివిజన్‌కు చెందిన నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచుల సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలిగా తిప్పని మాధవి రామ్ రెడ్డి



**చేవెళ్ల జనవరి 11(ప్రజా జ్యోతి):** సర్పంచ్ల సంఘం రంగారెడ్డి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా తిప్పని మాధవి రామ్ రెడ్డి నియామకమయ్యారు. శనివారం తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం చైతన్య సదస్సు కార్యక్రమంలో జిల్లా నూతన కమిటీని నియమించారు. అందులో భాగంగా చేవెళ్ల మండలం రేగడి ఘనపూర్ గ్రామ సర్పంచ్ తిప్పని మాధవి రామ్ రెడ్డిని మహిళా విభాగం రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలిగా తెలంగాణ పంచాయతీ రాజ్ సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి గౌరవ అధ్యక్షులు రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా నియమించారు. అనంతరం జిల్లా అధ్యక్షురాలిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈదులపల్లి రాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు చేవెళ్ల కు మంత్రులు రాక



**చేవెళ్ల జనవరి 11(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరవుతారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే పత్రిక ప్రకటనను విడుదల చేశారు. 15 కోట్ల నిధుల తో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని, చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి భవనం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారని అనంతరం చేవెళ్ల నియోజకవర్గంలో నూతన సర్పంచులకు కెజీఆర్ గార్డెన్లో సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొనాలని సూచించారు.

## సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు ఎంతో మేలు

### - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**తలకొండపల్లి జనవరి11 (ప్రజాజ్యోతి):** సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన కాకి కృష్ణయ్య గత 6నెలల క్రితం చెయ్యికి ఇంజూరి కావడంతో వారు వెంటనే ప్రైవేట్ హాస్పిటల్ నందు ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. ఆదివారం ప్రభుత్వం నుండి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రోత్సాహంతో రాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాకి కృష్ణ సహకారంతో లబ్ధిదారులనికి రూ. 24వేల రూపాయలు మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి హైదరాబాదులోని వారి నివాసంలో లబ్ధిదారునికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి కృష్ణ,నాయకులు సురేందర్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి,శివ తదితరులు ఉన్నారు.

# సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సాధించే వరకు పోరాటం ఆగదు

### - అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష: మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



**బోయిన్ పల్లి, జనవరి 11 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్‌కు ప్రత్యేక మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు పోరాటాన్ని ఆపేది లేదని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకైనా సిద్ధమని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఆదివారం బాలంరాయ్‌లోని లీ ప్యాలెస్ లో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ అధ్యక్షతన విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, ఘన చరిత్ర కలిగిన సికింద్రాబాద్ పేరు, అస్థిత్వాన్ని దెబ్బతీయాలనే కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు. సికింద్రాబాద్ ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు ఈ నెల 17వ తేదీన 10వేల మందితో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి ఎంజీ రోడ్‌లోని గాంధీ విగ్రహం వరకు నల్ల బ్యాడ్జీలు, జెండాలతో శాంతియుత ర్యాలీ నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ పోరాటంలో భాగంగా ధర్నాలు, రాస్తారోకోలు, బంద్‌లు, దీక్షలు చేపడతామని, అయినా ప్రభుత్వం స్పందించకపోతే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని స్పష్టం చేశారు. సికింద్రాబాద్ చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా ఉస్మానియా యూనివర్సిటీ, బొల్లారంలోని అతిథి గృహం, దక్షిణ మధ్య రైల్వే కార్యాలయం, గాంధీ హాస్పిటల్, మోండా మార్కెట్, నిజాం కాలంలో నిర్మించిన 120 అడుగుల క్లాక్ టవర్, ఆర్మీ క్యాంప్ ఉన్నాయని గుర్తు చేశారు. డీలిమిటేషన్ పేరుతో డివిజన్లను ఇష్టారీతిన విభజించారని, ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా గూగుల్ మ్యాప్స్ ఆధారంగా నిర్ణయాలు తీసుకున్నారని విమర్శించారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో ప్రశ్నిస్తే మేయర్, డిప్యూటీ మేయర్‌లకే స్పష్టత లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు ప్రకటన వెలువడే వరకు పార్టీలకు అతీతంగా ఈ పోరాటాన్ని కొనసాగిస్తామని, కలిసొచ్చే అన్ని రాజకీయ పార్టీలు, సంఘాలను కలుపుకుపోతామని తలసాని తెలిపారు. ఈ సమావేశానికి వివిధ వ్యాపార, వాణిజ్య, కార్మిక సంఘాలు, జర్నలిస్టు సంఘాలు, కుల సంఘాలు, సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్లు సంఘీభావం ప్రకటించాయి. సమావేశంలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నగేష్, బీఆర్ఎస్ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్తో పాటు పలువురు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.




# గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలి

### అందెల శ్రీరాములు యాదవ్

### శ్రీరాములు ని మర్యాదపూర్వకంగా కలిసిన అగర్ మియాగూడ గ్రామ సర్పంచ్ బెల్లి స్వప్న శ్రీనివాస్



**మహేశ్వరం, జనవరి 11,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం అగర్ మియాగూడ గ్రామ సర్పంచ్ బెల్లి స్వప్న శ్రీనివాస్ యాదవ్ రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బెల్లి స్వప్న శ్రీనివాస్ ని వారి పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ అగర్ మియాగూడ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచేందుకు సర్పంచ్, పాలకవర్గం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పన, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, పచ్చదనం పెంపొందించడం వంటి అంశాలకు ప్రాధా న్యత ఇవ్వాలని తెలిపారు..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామ అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. అగర్ మియాగూడ గ్రామ అభివృద్ధికి తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెం బర్లు, గ్రామ శాఖ బిజెపి నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల పైన, నీతి మాలిన ప్రకటనలు చేస్తే, సహించేది లేదు

### ఖబర్దార్ అని హెచ్చరించిన ఎం బి కృష్ణ యాదవ్..

హైదరాబాద్ జిల్లా, అధికారుల సంఘం హెచ్చరిక ఇటీవల, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా లో ,, అధికారుల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, , కథనాలు రాయడం చాలా శోచనియ్యమని సభ్య సమాజానికి, సిగ్గుచేటని ఇలాంటి సంఘటన లు సమాజానికి,, మరియుఉన్నత స్థాయి ఉద్యోగస్థులకు వారి, వారి మనోభావాలకు తీవ్ర యిబ్బందులు కలుగుతాయి ఇటువంటి విషయంలో, పత్రికలలో, రాసేటప్పుడు చాలా ఆలోచించి, రాయాలని భవిష్యత్తులో, ఇటువంటి వారికే, చట్ట పరంగా, చర్యలు తీసుకోవాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేస్తున్నాం,, మరియు, మహిళా ఉద్యోగుల చేసి కథనాలు రాస్తే ఇక ముందు సహించేది లేదని, ఎంతటి వారయిన కూడ, వ దిలిపెట్టేది లేదని హెచ్చరిస్తూ,, హైదరాబాద్ జిల్లా, తెంగాణ అధికారుల సంఘం వీ.దీ. కృష్ణ యాదవ్ బ్దుల్ ఖాదర్, నాయకులు, శ్రీ ఆశన శ్రీరామ్, శ్రీ రమణ మరియు మహిళా ప్రతినిధులు ంవ్ ఎంజుల రెడ్డి, తదితరులు, ఒక పత్రికా ప్రకటన్లో, తీవ్రంగా ఖండిస్తూ మహిళా ఉద్యోగులకు అన్ని వేళల మా సంఘం పూర్తి సహాయ సాకారం అందిస్తామని ఎవరు కూడ అధైర్య పడవద్దని, నాయకులు తెలిపారు,



# తొలి స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర ఓబన్న

## - తలకొండపల్లిలో ఘనంగా వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు

## - ముఖ్య అతిథులుగా హాజరైన సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్



**తలకొండపల్లి జనవరి11 (ప్రజాజ్యోతి)** తొలి స్వాతంత్ర సమరయోధుడుగా వడ్డెర ఓబన్నకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వడం సంతోషకరమని తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రములో వడ్డెర ఓబన్న 219వ జయంతిని పురస్కరించుకొని వడ్డెర నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అన్ని కలెక్టరేట్లలో ఆయన జయంతి ఉత్సవాలను జరపడం సంతోషకరమన్నారు.వడ్డెర ఓబన్న స్వాతంత్ర సమరంలో సైరా నరసింహారెడ్డితో కలిసి పోరాడిన మొదటి వ్యక్తి అని కొనియాడారు.ఎంతోమంది తెల్లదొరల ప్రాణాలను తీసి దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మహాయోధుడని కొనియాడారు.ఆయన జయంతి కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం సంతోషకరమని అన్నారు.వడ్డెర సంఘం నాయకుల ఆకాంక్ష మేరకు తలకొండపల్లి మండల కేంద్రములో ఓబన్న విగ్రహానికి సహకారంతో పాటు విగ్రహానికి సంబందించిన స్థలం కూడా ఎర్పాటు చేస్తామని సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ వడ్డెర సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం తలకొండపల్లి మండల అధ్యక్షులు బోదాస్ నరసింహ,వడ్డెర సంఘం సీనియర్ నాయకులు కృష్ణయ్య,వెంకటేష్,పాండయ య్,గోపాల్,సత్యం ,మల్లేష్,రమేష్,జంగయ్య ,బాలరాజ్,సత్యం ,రమేష్,నాగుల్ శివ తదితరులు ఉన్నారు.

# ప్రకృతి పరి రక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## -ప్రతి ఇంటి ముందు ఒక చెట్టు నాటాలి

## -గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్



**మహేశ్వరం, జనవరి 11,(ప్రజా జ్యోతి)** గంగారం గ్రామంలో ప్రకృతి పరి రక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ అన్నారు .గ్రామంలో ఉన్న నర్సరీలో ఎర్రమట్టి పోసి చెట్లను పెంచే విధంగా చూడాలని కోరారు.మహేశ్వరం మండలం గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికి ఒక చెట్టు నాటాలని మంచి వాతావరణం అలాగే గ్రామంలో చెట్లు ఉండటం వల్ల ఎలాంటి రోగాలకు గురికాకుండా ఉంటారని గ్రామంలో ఉన్న నర్సరీ లో ఎర్రమట్టి పోసి చెట్లను పెంచడం జరుగుతుంది. అలాగే సిసి రోడ్ అండర్ డ్రైనేజ్ వీధిలైట్లు సమస్య తొందరగా తీరుస్తానని గంగారం గ్రామపంచాయతీ ని ఆదర్శ గ్రామ పంచాయతీ తీర్చిదిద్దుతానని సర్పంచ్ దేవేందర్ నాయక్ అన్నారు. ప్రకృతి పట్ల ఎవరు నిర్లక్ష్యం చేయకుండా చెట్లను పెంచాలని ప్రకృతి నిర్లక్ష్యం చేస్తే మన ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని సర్పంచ్ దేవేందర్ నాయక్ అన్నారు.

# బిఆర్ఎస్ లోకి బిజెపి నేతలు

## -కేటీఆర్ సబిత ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన దేవుని ఎర్రవల్లి బిజెపి నేతలు







**చేవెళ్ల జనవరి 11(ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నిక వేళ చేవెళ్ల మున్సిపల్ లో బిజెపి పార్టీకి గట్టి షాక్ తగిలింది. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవుని ఎర్రవల్లి వార్డుకు చెందిన మాజీ సర్పంచ్ శ్యామలయ్య బస్తేపురం శ్రీశైలం కరికే శ్రీనివాస్ సాలె మాణిక్యం మాసన్న గారి సుధాకర్ రెడ్డి దండు దుర్గాప్రసాద్ కావలి మహిపాల్ యాదవ్ కావలి మదన్ గోపాల్ పాటి ఆనంద్ రెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు 60 మంది ఆదివారం తెలంగాణ భవన్లో మాజీ మంత్రి సబితా ఇంద్ర రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కేటీఆర్ స్వయంగా గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేవెళ్ల గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగర వెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, ఊరడి రాంప్రసాద్, దండు సత్యం, నత్తి కృష్ణారెడ్డి, వెంకటేష్, రాఘవేందర్ రెడ్డి, రాములు, సుదర్శన్, చేవెళ్ల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఏంఆర్ఎఫ్‌తో పేదలకు ఎంతో మేలు

## - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**తలకొండపల్లి జనవరి11 (ప్రజాజ్యోతి):** సీఏంఆర్ఎఫ్‌తో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన కాకి కృష్ణయ్య గత 6నెలల క్రితం చెయ్యికి ఇంజూరి కావడంతో వారు వెంటనే ప్రైవేట్ హాస్పిటల్ నందు ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది.ఆదివారం ప్రభుత్వం నుండి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రోత్సాహంతో రాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాకి కృష్ణ సహకారంతో లబ్ధిదారులనికి రూ. 24వేల రూపాయలు మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి హైదరాబాదులోని వారి నివాసంలో లబ్ధిదారునికి సీఏంఆర్ఎఫ్ చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి కృష్ణ,నాయకులు సురేందర్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి,శివ తదితరులు ఉన్నారు.

## అనిత హరినాథ్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్


**మహేశ్వరం, జనవరి 11,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం మండలం గట్టుపల్లి గ్రామంలో ఉన్న కెసిఆర్ రిసార్ట్ లో రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తీగల అనిత హరినాద్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ పాల్గొన్నారు. జడ్పీ మాజీ చైర్మన్ అనిత రెడ్డి కి సర్పంచ్ దేవేందర్ నాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనిత హరినాద్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గంగారం సర్పంచ్ మొనవత్ దేవేందర్ నాయక్, ఉప సర్పంచ్ మహేందర్, పాండు, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి కాలనీ అధ్యక్షునిగా పోడేటి సోమయ్య



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** పాపిరెడ్డి కాలనీలో జరిగిన ఎన్నికల్లో పోడేటి సోమయ్య గౌడ్ ఘన విజయం సాధించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఎన్నికకు సహకరించిన కాలనీవాసులకు సహచరులకు అందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు నాకు ఇచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకుంటానని కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు కార్యవర్గ సభ్యులకు ప్రత్యేకత కృతజ్ఞతలు తెలియజేశారు

# సంక్రాంతి ముగ్గుల పోటీ



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నాగోల్ డివిజన్ పరిధి దేవి రెడ్డి సుధీర్ రెడ్డి కాలనీలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో కాలనీ మహిళలు పాల్గొని పోటాపోటీగా తీర్చైన ముగ్గులను అలంకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి పాల్గొని బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ దోమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి విష్ణు చారి, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంలో అజీజ్ నగర్ పోచమ్మ బోనాలు

## - ఉత్సవాలలో పాల్గొన్న హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడాల శ్రీనివాస రావు



మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అజీజ్ నగర్ మున్సిపాలిటీ వార్డులోని ఆదివారం అంగరంగ వైభవంగా, పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు, బోనాల ఉత్సవాలలో పాల్గొన్న తెలంగాణ మాజీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడాల శ్రీనివాస రావు, పోచమ్మ తల్లి అమ్మవారి దర్శనం చేసుకున్న అనంతరం శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. అజీజ్ నగర్ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో, మరియు ఆయురారోగ్యాలతో ఉండాలని పోచమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా, రైతులు పాడి పంటలతో అభివృద్ధి చెందాలని, అమ్మవారిని కోరుకుంట ఎన్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో అజీజ్ నగర్ బిజెపి పార్టీ నాయకులు తూర్పు శ్రీనివాస్ రెడ్డి,మొయినాబాద్ రేషన్ డీలర్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, అజీజ్ నగర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు ,





# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**మొయినాబాద్ జనవరి 11 ( ప్రజా జ్యోతి)** గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్ నగర్ గ్రామానికి చెందిన సామ వేమారెడ్డి వయస్సు (46) వృత్తి డ్రైవర్ –ఆదివారం సాయంత్రం 4:30 గంటలకు తన బైక్ పై మొయినాబాద్ వెళ్తుండగా మార్గమధ్యలో భాస్కర ఆసుపత్రి వద్ద వెనక నుండి గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొట్టడంతో ఎగిరి రోడ్డుపై పడ్డ సామ వేమరెడ్డి, తలకు బలమైన గాయమైంది. వెంటనే స్థానికులు సామ వేమరెడ్డిని చికిత్స నిమిత్తం స్థానిక భాస్కర ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ –సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు,



# అందుబాటులోకి తారు రోడ్డు

**-సిరిగిరి పేట్, సంకి రెడ్డిపల్లి గ్రామాలకు లింకు రోడ్డు**

**-రూ 1కోటి 25 లక్షల నిధులతో నిర్మాణం**

**-రోడ్డును పరిశీలించిన పంచాయతీరాజ్ ఏఈ నందిని రెడ్డి**

**తాండూరు జనవరి 11 ప్రజా జ్యోతి** :–వికారాబాద్ జిల్లా తాండూరు మండలం సిరిగిరి పేట్,సంకి రెడ్డి పల్లి రెండు గ్రామాలను కలిపే నూతన లింకు రోడ్డు నిర్మాణం పనులను తాండూర్ పంచాయతీరాజ్ శాఖ ఏఈ నందిని రెడ్డి పరిశీలించారు. ఆదివారం రోజు నిర్మాణం పనులు జరుగుతున్న క్రమంలో తారు రోడ్డును నాణ్యతతో ఉండే విదంగా నిర్మాణం పను లు చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. ఇప్పటికే సగం రోడ్డు పనులు పూర్తి కావడంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల నుంచి ఈ రోడ్డు మార్గంలో వెళ్లే వాహన దారులకు తక్కువ సమయంలోనే చేరుకునే అవకాశం



ఉందన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా సగ్గుతునేని పలువురు చెప్తున్నారు. ఈ బీటి రోడ్డుకు సుమారు రూ 1కోటి 25 లక్షల నిధులు మంజురవడం జరిగిందని ఏఈ తెలిపారు.

## నాగారం నూతన పాలకవర్గంను సన్మానించిన మాజీ ఎంపీపీ విజయలక్ష్మి హనుమంత్ రెడ్డి.

**ధారూర్ జనవరి 11( ప్రజా జ్యోతి)** ఇటీవలే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన నాగారం గ్రామ నూతన పాలకవర్గ సభ్యులను సన్మానించిన మండల మాజీ ఎంపీపీ విజయలక్ష్మి హనుమంత్ రెడ్డి.సర్పంచ్ నిరటి లక్ష్మి శ్రీనివాస్ ఉప సర్పంచ్ ఏనుగుల శ్రీనివాస్ అదేవిధంగా వార్డ్ నెంబర్ లాను అందరికీ నాగారం మైనార్టీ తరపునుండి మజీద్ కమిటి తరపునుండి అందరికీ సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌస్,మాజీ ఉపసర్పంచ్ ఖయ్యూం,కుద్రత్,హైమత్, షాబుద్దీన్,సులేమాన్, మాసుల కరీం,లాల్ మొహమ్మద్.మహమూద్, ఖలీల్. నాగారం గ్రామం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతంని మర్యాదపూర్వకంగా కలిసిన

## కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కత్తుల వెంకటేష్





**మహేశ్వరం జనవరి 11, (ప్రజా జ్యోతి).** ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఏఐసీసీ ఎస్సీ విభాగా కన్వీనర్ నాగరి ప్రీతంని కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కత్తుల వెంకటేష్మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నాగరి ప్రీతంని శాలువాతో సన్మానించి మనీ ప్లాంట్ అందజేశారు. ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గూడూర్ కుమార్, ఎర్ర శ్రీనివాస్, కత్తుల మల్లేష్, పిరికిరాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా చిలుకూరు భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేనా బీమ్ భరత్



**మొయినాబాద్ జనవరి 11 ( ప్రజా జ్యోతి)** బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం మల్లికార్జున కళ్యాణం, ఎల్లమ్మ కళ్యాణం, శివసత్తులతో అగ్నిగుండాలు, బోనాలం సమర్పించుట, ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి: గా చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్, హాజరై స్వామి వాని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు సాగేరి మల్లేష్ ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ... ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత లభిస్తుందని, ప్రతి సంవత్సరం చిలుకూరు మల్లికా ఓర్జున స్వామి బోనాలు ఘనంగా నిర్వహిస్తారు, మొయినాబాద్ మండలం లో ఉన్న వివిధ గ్రామాల్లో ఉన్న ప్రజలు మల్లన్న స్వామికి బోనాలు సమర్పిస్తారు, ఈ కార్యక్రమంలో హిమాయత్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్, బైకని కుమార్ యాదవ్, తిమ్మారెడ్డి గూడ మల్లేష్, ఆర్మీ కుమార్, గరుగు రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,



## దుర్గం చెరువు గ్రామంలో చిన్నారులకు గాలిపటాల పంపిణీ





**మోమిన్ పేట జనవరి 11 (ప్రజా జ్యోతి)**మోమిన్ పేట మండల పరిధిలోని దుర్గం చెరువు. వెల్చాల్. గ్రామాంలో హైదరాబాద్ నుంచి వచ్చిన కిషోర్ గుపా వారి చిన్నారులతో కలిసి దుర్గం చెరువు గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ ఆధ్వర్యంలో చిన్నారులకు గాలిప టాలను పంపిణీ చేసి వారి ముఖాల్లో ఆనందం నింపారు. పండుగ వాతావరణాన్ని తలపి ంచేలా జరిగిన ఈ కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భం గా గ్రామంలోని చిన్నారులు ఉత్సాహంగా గాలిపటాలు ఎగరేస్తూ హర్షం వ్యక్తం చేశారు. కొందరు పిల్లలు తొలిసారిగా గాలిపటాలు అందుకోవడంతో మరింత సంతోషం వ్యక్తం చేయ డం అందరినీ ఆకట్టుకుంది. గ్రామ వీధులు పిల్లల ఆనంద కేరింతలతో మారుమోగాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు చిన్న చిన్న ఆనందాలు అందించడం ద్వారా వారి మనసుల్లో మధుర జ్ఞాపకాలు మిగిలిపోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు తెలిపారు. పిల్లల చిరునవ్వులే తమకు నిజమైన బహుమతిగా భావిస్తున్నా మని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్చల్ గ్రామానికి చెందిన ప్రతాప్ రెడ్డి, దుర్గం చెరువు గ్రామా సర్పంచ్ లావణ్య మోహన్ సిహెచ్ కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ జనార్ధన్, పల్లె నర్సింలు. ఎర్ర.వెంకటేశం, గ్రామ పెద్దలుతదితరులు పాల్గొన్నారు.

## విబి జి రాం జి బిల్లు - 2025 ను రద్దు చేయాలి...

**మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరణ చేయాలి..**

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య**



**పరిగి, జనవరి 11 (ప్రజాజ్యోతి):**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్ – – గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ బిల్లు, 2025 (విజి–జిరాంజి)ను, నాలుగు లేబర్ కోడ్స్, కొత్త విత్తన చట్టాన్ని అలాగే నూతన విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చెయ్యాలని సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో నేడు పోరు బాట పేరుతో జీపు జాత రెండు రోజుల పాటు వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా కార్మిక – కర్షకులను ఉపాధి కూలీలను, ప్రజానీకాన్ని చైతన్య పరచడంలో భాగంగా అలాగే ఈ నెల 19 న వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఈ చట్టలకు వ్యతిరేకంగా జరిగే బారి ప్రదర్శన, ర్యాలీ జయప్రదం చెయ్యాలని కోరారు.

# వైభవంగ బంగారమ్మ జాతర ఉత్సవాలు

**-ప్రత్యేక పూజలు నైవేద్యాలు సమర్పించిన గ్రామ ప్రజలు**

**-అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**





**తాండూరు జనవరి 11 ప్రజా జ్యోతి :–** తాండూరు మండలం సిరిగిరిపేట గ్రామ శివారులో వెలసిన బంగారమ్మ జాతర ఉత్సవాలు గ్రామ సర్పంచ్ పరశురాం , గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామంలోని మహిళా భక్తులు అమ్మవారికి బోనాలతో నైవేద్యాలు సమర్పించి వారి వారి మొక్క లు తీర్చుకోవడానికి ఊరేగింపుగా బయల్దేరారు. అమ్మవారి దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండ ూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ పెద్దలు వెంకటయ్య, అమ్రేష్, వెంకటయ్య, శివయ్య, తుప్పుడు శేఖర్, మాజీ ఎంపీటీసీ సుశీల వెంకటేష్ లు ఎమ్మెల్యే ను శాలువ తో సన్మానించా రు. ఈకార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జే నాగప్ప,సిరిగిరి పేట్ ఉప సర్పంచ్ పప్పి, గ్రామ పెద్దలు యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టిన సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్

**- బీటీ రోడ్ సైడ్ క్లీనింగ్ ప్రారంభించిన సర్పంచ్.**



**కులకచర్ల, జనవరి11 ప్రజా జ్యోతి** కుల్కచర్ల మండల పరిధిలోని లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీలో బిటి రోడ్ సైడ్ క్లీనింగ్ గ్రామ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ చేయించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం ఎంత వరకు అయినా వెళ్తామని గ్రామపంచాయతీ అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా మాజీ ఎంపీటీసీ రామ్లాల్ నాయక్ మాట్లాడుతూ తండాను అభివృద్ధి చేయడంలో గ్రామ ప్రజలను ఐక్యమతం చేయడంలోనూ సర్పంచ్ మంచి పాలనను అందిస్తున్నారని అభినందన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి ఎఫ్ జిల్లా నాయకులు గోవింద్ నాయక్, తాండవాసులు గోపాల్ నాయక్, శంకర్ నాయక్, రవి నాయక్, దశరథ్ నాయక్, శివ నాయక్, సూరారం సత్యం, బుగ్యానాయక్, గోపాల్ నాయక్, దేవజా నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు అంబర్ సింగ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో మంచినీటి సమస్య రానివ్వను



**-అస్తవ్యస్తంగా మారిన మిషన్ భగీరద పైపులైన్ మరమ్మత్తులు**

**-అందరి సహకారంతోనే అభివృద్ధి పనులు చేస్తాం**

**-గ్రామ సర్పంచ్ శరణ్**

**తాండూరు జనవరి 11 ప్రజా జ్యోతి :–** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జిన్గుర్తి గ్రామంలో అస్తవ్యస్తంగా ఉన్న మిషన్ భగీరథ పైపులైనుకు గ్రామ సర్పంచ్ శరణ్ మరమ్మ త్తు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవిలో ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా ఉండేందుకు గాను ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళుతున్నామని చెప్పారు. రోడ్డుపైన వదిలేసిన మిషన్ భగీరథ పైపులైను వృధాగా మరిందని చెప్పారు. ప్రస్తుతం ఇంటింటికి మంచినీటి సరఫరా చేయాలన్నది తన లక్ష్యమన్నారు. ప్రజ లు ఆశించిన దానికంటే మెరుగైన అభివృద్ధి పనులు చేస్తానని చెప్పారు. గ్రామం లోని అన్ని వార్డులలో పర్యటించి సమస్య ఎక్కడ ఉన్న కూడ ఆ సమస్య పరిష్కారం కోసం ప్రణాళిక రూపొందిస్తామన్నారు. అదేవిధంగా నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆధీనంలోకి తీసుకువచ్చి పాలన వ్యవస్థను కొన సాగిస్తామన్నారు. మిషన్ భగీరథ పైపులను మరమ్మత్తుల ను పరిశీలిస్తున్న గ్రామ సర్పంచ్ శరణ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయ కుడు మాజీ ఎంపీపీ పట్లోళ్ళ రామలింగ రెడ్డి, స్థానిక ప్రజలు ఉన్నారు.



# పైపుల దొంగతనంలో ఐదుగురు అరెస్ట్

**- రూ.13 లక్షల విలువైన పైపుల చోరీ కేసు ఛేదన**

**- డిసియం, రూ.4 లక్షల నగదు స్వాధీనం**

**పరిగి, జనవరి 11 (ప్రజాజ్యోతి):** పరిగి--కోడంగల్ రోడ్డుపై న్యూ బ్రిలియంట్ స్కూల్ సమీపంలో జరిగిన రూ.13 లక్షల విలువైన డిఐ పైపుల దొంగతన కేసును పరిగి పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.గతేడాది డిసెంబర్ 6న అమృత్ 2.0 ప్రాజెక్టు పనుల నిమిత్తం న్యూ బ్రిలియంట్ స్కూల్ ఎదుట ఖాళీ స్థలంలో ఉంచిన 150 ఎంఎం డిఐ పైపులలో 232 పైపులకు గాను 115 పైపులు (సుమారు 632 మీటర్లు) దొంగతనానికి గురైనట్లు ప్రాజెక్టు మేనేజర్ మంగపట్నం వెంకటరమణ పరిగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, ఇది గ్రేవ్ కేసు కావడంతో దర్యాప్తును పరిగి సీఐకి అప్పగించారు.దర్యాప్తులో భాగంగా అనుమానితుల సిడిఆర్ విశ్లేషణ, సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించగా టిఎస్07యుకె 2448 నంబర్ గల డిసియం వాహనంలో పైపులను తరలించినట్లు గుర్తించారు. ముమ్మర తనిఖీల నేపథ్యంలో జనవరి 11 తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో ఐదుగురు నిందితులు డిసియంలో వచ్చి పైపులను పరిశీలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు.విచారణలో వారు 2025 ఆగస్టు రెండో వారంలో ఏడుగురు కలిసి 115 డిఐ పైపులను దొంగతనం చేసి హైదరాబాద్‌కు తరలించినట్లు అంగీకరించారు. వాటిలో కొన్నింటిని నాచారంలో విక్రమ్ గోయెల్‌కు, మిగిలిన వాటిని టోలి చౌకీ ప్రాంతానికి చెందిన సుల్తాన్ భాయి, శివరాత్రి రాజులకు విక్రయించినట్లు తెలిపారు.ఇదే గ్యాంగ్ గతంలోనూ పలు దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది.



2025 నవంబర్ రెండో వారంలో వికారాబాద్ ఎన్నెపల్లి ఎక్స్ రోడ్ వద్ద 82 పైపుల దొంగతనం (కేసు నెం. 431/2025). 2025 డిసెంబర్ 10న వికారాబాద్ పట్టణం దాటి ఒక కాలేజీ సమీపంలో 20 పైపుల చోరీ (కేసు నెం. 454/2025). 2025 డిసెంబర్ 18న నల్గొండ జిల్లా హాలియాలో 17 డిఐ పైపులు తరలిస్తుండగా స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు (కేసు నెం. 299/2025).పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసులో ఏ1 గుంజా రాంబాబు, ఏ3 వేదగొంటి శ్రీను, ఏ4 పంచదార్ల అప్పలరాజు, ఏ5 గుండెకల్లూర్ సహ దేవ్, ఏ6 గుంతకండ్ల మధుకర్ రెడ్డి, ఏ7 చిల్లర సురేష్ అనే నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. ఏ2 వెముల సంతోష్ (వెముల అంజయ్య కుమారుడు) పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.నిందితుల వద్ద నుండి ఒక డిసియం వాహనం, అలాగే పరిగి అలాగే వికారాబాద్ కేసులకు సంబంధించిన రూ.4 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో చురుకుగా పని చేసిన పోలీస్ బృందాన్ని అదనపు ఎస్పీ వికారాబాద్ అభినందించారు.

## సర్పంచ్ ఉపసర్పంచు లను ఘనంగా సన్మానించిన మహిళా సంఘాలు



**కుల్కచర్ల, జనవరి 11 ప్రజా జ్యోతి** కుల్కచర్ల మండల పరిధిలోని కుసుమ సముద్రం గ్రామంలో మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచిగా విజయం సాధించిన శుభ సందర్భంగా గందె ప్రవీణ్ కుమార్ ను, ఉప సర్పంచ్ గుడిసె పద్మమ్మను ఆదివారము మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాలతో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళల చిరు సన్మానాన్ని స్వీకరించిన సర్పంచ్ గందె ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న మహిళా సంఘాలకు సభ్యులకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించే దిశగా తాను ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది కమ్యూనిటీ కోఆర్డినేటర్ వెంకటయ్య, వివో ఏ కల్పన, గ్రామ సంఘం అధ్యక్షురాలు, కార్యదర్శి, గ్రామ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# యువత మేలుకో..

అతను ఒక తత్వవేత్త, మార్గదర్శికుడు, అసమాన ప్రతిభ పాటవాలు గల వక్త.. యువశక్తికి నిత్యం కొత్త ప్రేరణ అందించే మహనీయుడు. ప్రపంచ నీరాజనాలు అందుకున్న స్వామి వివేకానంద జన్మించిన గడ్డపై పుట్టడమే ప్రతి భారతీయుడు చేసుకున్న అదృష్టం..

విశ్వనాథ్ భువనేశ్వరి దేవిలా సంతానమే స్వామి వివేకానంద.. 1863 జనవరి 12వ తేదీ సోమవారం ఉదయం 6 :33 సెకండ్లకు జన్మనిచ్చారు.. వివేకానంద ముద్దు పేరు నరేన్ అని పిలిచేవారు.. పుట్టుకతోనే అసమాన ప్రతిభ పాటవాలు గొప్ప యోధుడు.. ఓ రోజు నరేంద్ర దానభ్యాసనం కొనసాగింది.. తన స్నేహితులతో కలిసి ధ్యానం చేస్తుండగా హఠాత్తుగా నల్ల త్రాచుపాము సాకుతూ నరేంద్ర ని దగ్గరికి రావడం జరిగింది.. నరేంద్రుడు ధ్యాన స్థితిలో నిమగ్నం కావడం జరిగింది.. చుట్టు ప్రక్కల ఉన్న తన స్నేహితులందరూ ఆ పాముని చూడగానే పరిగెత్తుకు పోయారు.. కానీ నరేంద్రుడిలో చలనం లేదు.. నిశ్చలంగా ధ్యాన స్థితిలో ఉన్నాడు.. ఆ పాము పడగ విప్పి నిలబడి ఉంది.. కానీ ఆ పాము నరేంద్రుని ఏం చేయలేక వెళ్లిపోయింది.. అంటే ఇక్కడ దేనినైనా ఒక పనిని చేయగలిగితే అంత శ్రేష్టమైన మనస్ఫూర్తిగా లగ్నం చేయాలని నరేంద్రుని చిన్నతనం నుండే సమాజానికి సందేశం వెళ్ళింది.. సంకల్పబలం ఏ మాత్రం తగ్గకుండా ఉండడానికి మానసిక శక్తి కావాలి.. మనోశక్తిని సంకల్పబలంతో సమ్మిళితం చేసి అనుకున్న లక్ష్యాలను సులభతరంగా చేరుకోగలిగే విధానాన్ని శోభయామనంగా తీర్చిదిద్ది ప్రపంచానికి ఎరుకపరిచిన నిలువెత్తు అసమాన జ్ఞానబండాగారం స్వామి వివేకానందుడు.. ఆలోచన పట్టిమ, నిర్ణయ సామర్థ్యం, వెనిదిరిగిన ఆచరణ, ధైర్యంతో ఫలితాలను స్వీకరించగలగే ధీరత్వాన్ని యువకుల హృదయాలలో ప్రతిష్టించడానికి వివేకానందుడు ఒక యజ్ఞంలో స్వీకరించాడు.. ఏనాటికి తరగని కార్యదక్షిత స్ఫూర్తిని రానున్న తరాలకు అందజేయడం కోసము అలుపెరుగని పరిశ్రమ చేశాడు అసలు సృజనాత్మక మనోవిక్షణ క్రియేటివి విజువలైజేషన్ ప్రక్రియకు ప్రాణం పోసి దానికి విశ్వవ్యాప్త ప్రాచుర్యం కలిపించిన స్ఫూర్తి ప్రధాతగా చెప్పాల్సిన పేరు నిస్సందేహంగా స్వామి వివేకానందుడిదే.. అలాంటి మహనీయుడు జన్మదినాన్ని 1985 సంవత్సరము నుండి మనం జాతియ యువజన దినోత్సవం గా జరుపుకుంటున్నాము..

**పంచతంత్రం**

**స్వామి వివేకానందులో కనిపిస్తాయి..**

వివేకనందుడు అభ్యసన పట్టిన ఆలోచన సామర్థ్యం, ఆచరణ విధానం, బోధనాలు వ్యవహార శైలి నిశితంగా పరిశీలిస్తే అతడు స్వభావంలో జీవితాన్ని గుణాత్మకంగా ప్రభావితం చేసే ఐదు ప్రధానమైన వ్యక్తిత్వ నిర్మాణానికి సంబంధించిన అంశాలు కనిపిస్తాయి..

1. సమగ్ర అవగాహన..2. అభ్యాసన పరిజ్ఞానాన్ని జీవితానికి జోడించడం

3. నిరంతర వ్యక్తిగత అభివృద్ధి4. సామాజిక వికాస దృక్పథం 5. చైతన్యవంతమైన నాయకత్వం.. పేర్కొన్న అంశాలను వివేకానందుడు ఈ ప్రపంచానికి మార్గ నిర్దేశం చేశారు..

తనకున్న పరిజ్ఞానం నీ వినియోగించుకుంటూ స్వప్రయోజనం కోసం జీవించే వాడు సాధారణ వ్యక్తి అవుతాడు. పరిజ్ఞానానికి యుక్తిని జోడించి తనతో పాటు ఇతర ుల కోసం కూడా పాటుపడేవాడు పరుల విశ్వాసనీయతను కూడగట్టుకున్న అప్పుడు అవుతాడు.. పరిజ్ఞానం యుక్తి మాత్రమే కాక ప్రతి వ్యక్తిలో అంతర్గతంగా తరగని విశిష్ట శక్తి దాగి ఉంటుందని గుర్తించి దాన్ని ప్రయోజనాత్మకంగా సమాజ వికాసం కోసం ఉపయోగించేవాడు సర్వ మానవ శ్రేయస్సును ఆకాంక్షించిన నాయకుడు అవుతాడు.

పరోపకారమే పరమవది అని నమ్మి సమాజంలో అవలక్షణాలను అమూలాగ్రం తొలగించాలని త్యాగనిరతితో కంకణం కట్టుకున్న వాడు సంస్కర్త అవుతాడు.. వీటిలో ఏ రకానికి చెందక స్వయం సామర్థ్యం బాధ్యతలను గాలి కి వదిలేసిన వారు పరాన్న జీవి వలే బ్రతికి ఈ దేశానికి బరువైన సమస్య అవుతాడు... అని స్వామి వివేకానంద పేర్కొనడం జరిగింది...

**విశ్వ మత మహాసభ..**

కొలంబస్ అమెరికా ఖండాన్ని కనుక్కొని 400 సంవత్సరాలు అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రపంచ కొలంబియన్ ప్రదర్శనలో భాగంగా విశ్వమత మహాసభను 1893 సెప్టెంబర్ 11 నుండి 27వ తేదీ వరకు చికాగోలో కొలంబస్లో నిర్వహించారు.. ఈ సదసకు ప్రపంచంలో ఉన్నటువంటి అనేకమంది మేధావులు హాజరు కావడం జరిగింది.. భారతదేశ నుండి స్వామి వివేకనంద వెళ్లడం జరిగింది.. సర్వమత మహాసభలో పాల్గొన్న పది మతాలైన బ్రహ్మ సమాజం, యోధు, ఇస్లాం, హిందూ, బౌద్ధ, థవో, కన్ఫ్యూసీయ, సింటో, జురాస్ట్రడియ,గ్రీక్, క్యాటలిక్ పాల్గొన్నారు.. సమావేశపు ఆలు దాదాపు నాలుగు వేల మందితో నిండి ఉన్నది.. వివిధ మతస్తులు తమ మతం గురించి తెలియజేయడం ప్రారంభించారు.. స్వామి వివేకానంద ఎరుపు రంగు దుస్తులు తలపాక ధరించి 31 వ ఆసనంలో కూర్చున్నారు.. ఆయన ప్రక్కన ముంబైకి చెందిన నాగర్కర్ ఆ తర్వాత శ్రీలంక వాసవిడైన ధర్మపాలుడు తర్వాత మజ్ందర్ఆశనులయ్యారు.. జైనమాత ప్రతినిధి అయిన వీర్ చంద్ గాంధీ , థియసోపికల్ సొసైటీ ప్రతినిధులైన జ్ఞానంద చక్రవర్తి మిస్సెస్ అనెబిసెంట్ కూడా పాల్గొన్నారు.. మత మహాసభలో స్వామి వివేకానంద ప్రసంగిస్తూ అమెరికా దేశపు సోదరా సోదరిమణులారా అని ఆత్మీయ సంభాషణతో విశ్వవేదిక పైన స్వామి వివేకానంద ప్రథమడుగు పెట్టారు.. మాకు మీరు ఇచ్చిన అవకాశానికి కానీ మన పూర్వకమైన స్వాగతాన్ని పురస్కరించుకొని ఈ సమయంలో మీతో ముచ్చటించడం నాకు మహా ఆనంద దాయకం.. ప్రపంచంలోనే అత్యంత ప్రవచన యతి సాంప్రదాయం గల ఆ దేశం తరఫున అభివాదాలు.. సమస్త మతాలకు సమస్త ధర్మాలకు తల్లి అని సనాత ధర్మం తరుపున నా అభివాదాలు.. నానా జాతులతో నాన సాంప్రదాయాలతో కూడిన భారత జన సావాస్త్రాల పేరిట మీకు నా హృదయపూర్వక అభినందనలు అని స్వామీజీ ప్రారంభించారు.. సహనాన్ని సర్వమత సత్యత్వాన్ని లోకానికి బోధించిన సనాతన ధర్మం నా ధర్మం అని గర్వహిస్తున్నాను..సర్వమత సహనాన్ని కాక సర్వ మతాలు సత్యాలని మేము విశ్వసిస్తాం.. అంటూ హిందూ మతం గొప్పతనాన్ని తెలియజేశాడు... సమస్త మతాల నుండి సమస్త దేశాల నుండి పరపీడుతులై శరణాగతులై వచ్చిన వారికి శరణమైన దేశం నా దేశం అని గర్విస్తున్నాను.. జోరాస్ట్రియన్లు, యూదులు శరణు పొందు మా దేశానికి వచ్చిన కూడా ఆతిథ్యం కలిగించడం జరిగిందని భారతదేశం యొక్క గొప్పతనం వివరించాడు సర్వవిధాలైన, స్వామత దురాభిమానానికి, పరమత ద్వేషానికి కత్తితో కానివ్వండి కాలం తో కానివ్వండి హింసకు దూరంగా ఉండి శాంతి పాఠం కాగలరని నేను మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను తన ప్రసంగం ముగించారు.. దాదాపు 6000 మంది శ్రోతలు ఈ మాటలు వినగానే ఇంద్రజాలం గురైనట్టు ఆశ్చర్యకేతులై నిల్చని చాలాసేపు కరత్వాల ధ్వనులు చేయడం జరిగింది.. ఇంతటి అద్భుతమైన సందేశాన్ని స్వామి వివేకానంద ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప మహాయుడుగా కీర్తింపబడినాడు.. ఈ ప్రసంగం విన్న తర్వాత కొందరు అమెరికాయానులు దైవం మనోషరూపేనా .. అని పేర్కొనడం జరిగింది.. అమెరికా కు దైవం మనోషరూపిణి అన్నట్లుగా స్వామీజీ వచ్చారు.. స్వామీజీ వెళ్లిన ప్రతిచోట ఆధ్యాత్మిక, జ్ఞాన స్వరూపాన్ని ఆధ్యాత్మిక బీజాలు నాటారు.. అని మేరీ లుహి భర్క్ అన్నారు.. లేవండి మేల్కొని ఉండి మీ గమ్యం చేరేవరకు మిశ్రమించకండి.. మీరు అనంతమైన ఆత్మ స్వరూపలు స్వేచ్ఛ జీవులు ధన్యులు శాశ్వతులు మీరు వస్తువులు కాదు శరీరాలు కాదు వస్తు సంపదలు మీ బానిసలు కాదు..

**శక్తి అంత మీలోనే ఉంది..**

మీరేమైనా చేయగలరు అన్ని చేయగలరు దీన్ని నమ్మండి. మీరు బలహీనులమని భావించకండి దీరులై లేచి నిలబడి మీలోని దీపత్వాన్ని ప్రకటించండి అని స్వామి వివేకానంద పేర్కొన్నారు.. సోదరులారా మనమంతా శ్రమిద్దాం.. నిద్రపోవడానికి ఇది సమయం కాదు.. మనం చేసే కృషి మీదనే భారతమాత బాగోదయం ఆధాంపడి ఉంటుంది. దేశమాత మనకోసం సిద్ధంగా ఎదురుచూస్తుంది. అంతే లేవండి మేల్కొనండి మన దేశమాత పునర్జీవితయుతమైన శాశ్వత సింహాసనము ప్రకాశిస్తు ంది చూడండి.. దూషణ వ్యాఖ్యలు ఉచ్చరించవద్ద.. మాటలను కట్టి పెట్టండి..మీ హృదయ కవాటాలని తెరవండి.. ఈ దేశం యావత్ ప్రపంచ ముక్తి కోసం మీరు పాటుపడాలి.. భారతమంతా మీ యొక్క బుజస్కందల మీద ఉన్నట్టు మీలో ప్రతి ఒక్కరూ భావించి పనిచేయాలి.. ఈ నరాలను పటిష్టం చేసుకోండి.. ఈనాడు మనకు కావలసింది ఇనుప కండరాలు ఉక్కున రాలు సుదీర్ఘకాలం మనం శోధించాం రోధించింది చాలు ఇక.. లేచి మీ కాళ్ళ పైన మీరు నిలబడి ధీరులు కాండి.. పరుల కోసం ఎంత చిన్న పనినైనా అంత శక్తిని మేల్కొల్పుతుంది. ఇతరులు కాసుపకారాన్ని ఊహించడం సైతం హృదయంలో సింహబలం అన్ని నెలకొల్పుతుంది.. మీ పైన నాకు అత్యంత ప్రేమ ఉంది నాకు పరిహిత కర్మాచారంలో మీరంతా ప్రాణాలర్పించడమే నాకు ఇష్టం.. లేవండి కార్యోన్ముఖులు కండి.. ఈ జీవితం ఎంతకాలం ఉంటుంది.. మీరు ఈ లోకానికి వచ్చినందుకు గుర్తుగా ఏదో కొంత సాధించి వెళ్ళండి. లేకపోతే మీకు రాతిబండలకు చెట్లకు చెమలకు మధ్య వ్యత్యాసం ఏమిటి.. ఆత్మవిశ్వాసం అలవర్చుకోండి.. ఈ విధంగా స్వామి వివేకానంద నిత్యం ఈ దేశం యొక్క ప్రజలను చైతన్యం చేస్తూ జ్ఞానాన్ని అందించాడు.. అంతటి మహనీయుడు మన దేశంలో జన్మించడం మనందరి అదృ ఓష్టంగా భావిస్తున్నాము.. చివరగా స్వామి వివేకానంద ఏమంటారంటే ఈ శరీరం పుట్టింది గిట్టక కు తప్పదు.. నా భావనాలు కొన్నింటిని అయినా మీకు అంది ంచగలిగాను అంటే నా జీవితం వ్యర్థం కాలేదనుకుంటాను.. తన మరణాన్ని సైతం ముందే చూడగలిగిన గొప్ప మహనీయుడు.. స్వామీజీ 1902 జులై 04 తేదీన పరమాపదించారు.. అంటే 39 సంవత్సరాల ఐదు నెలల 24 రోజులు ఈ భారత మాత కోసం పరితపించాడు ఈ దేశం ఔన్నత్యాన్ని గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేసిన గొప్ప మేధావి..



**వ్యాసకర్త జగదీశ్ జాగిర్**
**జాతీయ విద్యా రత్న అవార్డు గ్రహీత**
**మోటివేషనల్ స్పీకర్**